మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 25 ఏప్రిల్ 2024 పేజీలు 8

# ముగిసిన సలేశ్వరం ఉత్సవాలు

- సలేశ్వరం వెళ్లే మార్గాలు మూసివేత
- మూడవరోజు సలేశ్వరానికి తగ్గని రద్దీ
- వ్యర్థాలు తొలగించే పనుల్లో అటవీ శాఖ ఇబ్బంది




**లింగాల, మేజర్ న్యూస్:** సలేశ్వర క్షేత్రంలో ఏప్రిల్ 22న ప్రారంభమైన ఉత్సవాలు బుధవారం అధికారికంగా ముగిశాయి. అప్పాయి పల్లి సమీపంలోని టోల్గేట్ చెక్ పోస్ట్ మూసివేశారు. సలేశ్వరం జాతర నిర్వహించే చెంచులు, భక్తులు మరికొన్ని రోజులపాటు జాతరను కొనసాగించాలని కోరినప్పటికీ అటవీ శాఖ అధికారులు మాత్రం బుధవారం వరకు మాత్రమే నిబంధనలను సడలించి భక్తులు అడవి ప్రాంతం గుండా వెళ్ళేందుకు అనుమతి ఇచ్చినట్టు చెబుతున్నారు. దీని ప్రకారం బుధవారం సాయంత్రం ఐదు గంటల వరకే సలేశ్వరం క్షేత్రం కు వెళ్లేందుకు అనుమతి ఉండడంతో రాత్రి మన్ననూరు ఫరహాబాద్ చెక్పోస్టులను మూసివేయనున్నారు. గతంలో మాదిరిగానే మన్ననూర్ చెక్ పోస్ట్ వద్ద శ్రీశైలం వెళ్లే భక్తుల వాహనాలకు రాత్రి 9 గంటల వరకు అనుమతి ఉంటుంది ఫలహాబాద్ వద్ద ప్రత్యేక అనుమతులు తీసుకున్న వారే అడవుల్లోకి వెళ్లాల్సి ఉంటుంది సలేశ్వరం వెళ్లాలనుకునే భక్తులకు మాత్రం అనుమతించేది లేదని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఈ మూడు రోజులు నల్లమల అడవి ప్రాంతం భక్తులతో కలకలలాడింది. పులుల అభయారణ్యంగా దేశంలోనే గుర్తింపు ఉన్న అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో వన్యప్రాణుల సంరక్షణకు, అటవీకి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలను తీసుకుంటూ మూడు రోజులు మాత్రమే జాతరకు అనుమతిచ్చారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అడవిలో ఉన్న వ్యర్థ వ్యర్థాలను తొలగించే పనులు నిమగ్నమయ్యారు. వన్యప్రాణులకు ప్రాణ హాని కలిగిం చడంతో పాటు పర్యావరణాని కి ముప్పు తీసు కొని వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంలో భాగంగా అడవిలో





మిగతా 2లో

# పాలమూరు ప్రగతిని గెలిపిద్దాం

- ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించిన చల్లా
- కాంగ్రెస్‌లో చేరిన ఉద్యమ నాయకులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రగతిని సాధించాలని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. 10 సంవత్సరాల పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించి మహబూబ్‌నగర్‌ను ఎండబెట్టిన బిజెపి, బిఆర్‌యస్ పార్టీలే మల్లి గ్రామాల్లో ఓట్లు అడగడం విడ్డూరం అన్నారు. బుధవారం చల్లా వంశీచంద్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో ప్రసంగించారు. డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసుధన్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బిసి కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు మున్నూరు రవి, పటేల్ వెంకటేష్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు చల్లా వంశీచంద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన బూత్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డికె అరుణ పేరుకే జాతీయ నాయకురాలు, సిద్ధాంతాల పట్ల నిబద్దత ఉండదు. ప్రాంతం పట్ల మమకారం ఉండదు.

2లో





# ప్రశాంత వాతావరణంలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి చేస్తాము

- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్





**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల చివరి తేదీకి ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ కోసం తయారీ. హెూమ్ ఓటింగ్ కోసం ఏర్పాట్లు, ఎన్నికల తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్, కుమార్ దీపక్, సీతరామారావు, వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్, మాట్లాడుతూ పకడ్బందీగా నామినేషన్ స్వీకరిస్తున్నామని ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి రోజు నామినేషన్ల స్వీకరణ కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాము అని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు తెలిపినారు. ఏప్రిల్ 18 నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తున్నాము అని తెలిపినారు. రిటర్నింగ్ అధికారి చాంబర్ లో, నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రాఫీ, ఫోటో గ్రాఫీ జరుగుతుంది, ప్రతి రోజూ దాఖలైన నామినేషన్ల స్వీకరణ పై ప్రతి రోజు నివేదికలను, నామినేషన్, అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నాము అని తెలిపినారు. పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్‌కు సం బంధించి అధికారుల బాధ్యతలు, నిర్వహించాల్సిన విధులు, ఆయా తేదీల వారిగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, పోలీసులు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించేందుకు అవస రమైన ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాట్లపై ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్, అధికారుల తో మాట్లాడుతూ %ఫారం 12డీ కింద ఇంటి

మిగతా 2లో

# రేపు పాలమూరుకు కేసిఆర్ రాక



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్‌లో రేపు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన ఉంటుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు కెసిఆర్ పర్యటన నేపథ్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ప్రజలను కార్యకర్తలు కోరారు ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి , మాజీ శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## ఉమామహేశ్వర దేవస్థానం నిత్యాన్నదానంలో జరిగిన అవినీతిలో 3.50 లక్షలు రికవరీ

### - ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో భక్తులు విరాళంగా ఇచ్చిన డబ్బుతో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో 6.15 లక్షలు అవినీతికి పాల్పడ్డ విషయం వెలుగులోకి రాగా స్పందించిన ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ సదరు ప్రవేట్ ఉద్యోగి గండికోట శంకర్ దగ్గర ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో 3.50 రూపాయలు రికవరీ చేసి బ్యాంకులో జమ చేయడం జరిగిందని, మిగతా డబ్బు 2.65 లక్షల రూపాయలను త్వరలో రికవరీ చేస్తామని, సదరుఉద్యోగి శంకర్ను విధుల నుంచి తొలగించామని. అవినీతికి పాల్పడ్డా వారు ఎంతటి వారైనా సహించే ప్రసక్తి లేదని ఆలయ చైర్మన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. నిత్యాన్నదాన కోసం భక్తులు విరాళంగా ఆలయానికి ఇచ్చిన డబ్బును ఇలా వాడుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు.

## ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన పద్మమ్మకి ఎల్ఓసిని అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్ జంగ బీచుపల్లి యాదవ్ చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన పద్మమ్మ (భర్త సత్యనారాయణ) కి అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి తెలియజేసిన మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్ స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 250000/-(రెండు లక్షల యాభై వేల రూపాయలు) చికిత్స పొందడానికి ఎల్ఓసి మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనములు రేవంత్ రెడ్డి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకరించిన మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు పద్మమ్మ వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండల పరిధిలోని రానిపేట్ గ్రామంలోని గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ మోహారునిస బేగం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు చిన్నపిల్లలు తల్లులు అంగన్వాడి కేంద్రాల యొక్క సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలకు అందించేటువంటి ఆహారంలో బలమైనటువంటి ఆహార పదార్థాలు ఉంటాయని చిన్న పిల్లలు బలంగా తయారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి అంగన్వాడీ టీచర్ల దుర్ద నా బేగం. లీల. జయమ్మ లక్ష్మి మంజుల అంగన్వాడి విద్యార్థులు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి పాఠశాలల క్రీడా సమైక్య (ఎస్‌జిఎఫ్ఐ) నెట్బాల్ పోటీలకు ధన్వాడ గిరిజన గురుకులం క్రీడాకారులు





**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలము లోని కొండాపూర్ గిరిజన గురుకుల నెట్బాల్ అకాడమీకి చెందిన 1) బద్రు ఒకేషనల్ రెండో సంవత్సరం 2) శ్రీకాంత్ ఎంపీసీ రెండో సంవత్సరంలు ఈనెల 26 నుండి 30 వరకు హర్యానా రాష్ట్రంలోని రివారిలో జరిగే 67వ. జాతీయస్థాయి పాఠశాలల క్రీడా సమైక్య (యెస్జిఎఫ్ఐ) 19 సంవత్సరాల లోపు బాల బాలికల నెట్బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్రా బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించుటకు ఎంపికయ్యారని వీరు నవంబర్ 3 నుండి 5 2023లో సిద్దిపేట్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని. కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్. తెలిపారు వీరి ఎంపిక పట్ల గురుకులం స్పోర్ట్సఓ ఎస్ డి రాజేందర్ రెడ్డి . స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్ . నెట్ బాల్ అకాడమీ చైర్మన్ రాజారాం. వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు. నెట్ బాల్ అకాడమీ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు

# పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

## - కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బుధవారం అచ్చంపేట పట్టణంలోని 4,5 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని 4,5 వార్డులలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులు, అభిమానులతో కలిసి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు %డ% అచ్చంపేట మాజీ శాసనసభ్యుల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని, సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసగించారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి తోనే సాధ్యమని అన్నారు. ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రజలు నిలదీయాలని తమకు ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ కు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# చెరువులో చేపలు మృతి.. గంగపుత్రులకు తీరని నష్టం

## - అధిక ఉష్ణోగ్రత వల్ల పెద్ద మొత్తంలో చేపలు మృతి - బోరుమంటున్న మత్స్యకారులు





**చిన్నంబావి మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కం గ్రామంలో గల చెరువులో అధిక ఎండల వల్ల నీటి శాతం తగ్గి చెరువులో పెద్ద మొత్తంలో చేపలు మృత్యువాత పడ్డాయి చెరువులో దాదాపు పది లక్షల గల మత్స్య సంపద ఉందని ఇప్పటికే సుమారు రెండు లక్షల విలువ గల చేపలు చనిపోయాయని. దాదాపు 80 కుటుంబాలు ఈ చెరువు పైన ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారని మత్స్యకారు లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చెరువు నీటిమట్టం లోతుగా ఉండటం వల్ల చెరువులో చేపలు గతంలో ఎప్పుడు చనిపోలేదు కానీ ఇప్పుడు కాలువల ద్వారా మట్టి కొట్టుకొచ్చి చెరలో నీటిమట్టం క్రమేపి తగ్గుకుంటూ వస్తుంది. కావున ఈ విషయాన్ని అధికారులు పాలకులు ఈ సమస్యను గుర్తించి చెరువులో ఉన్న మట్టిని తొలగించడం ద్వారా ఈ అధిక ఎండల బారిన పడకుండా చేపలు కూడా చనిపోకుండా ఉంటాయని నష్ట పోతున్న మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని : ఏపిఎం సక్ర నాయక్



**పానగల్ (మేజర్ న్యూస్):** ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఏపీఎం సక్రు నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఐకెపి, ఆదర్శ ఐక్య సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పానగల్ మండల మహిళా సమాఖ్య కమ్యూనిటీ కో - ఆర్డినేటర్ వంగలి నాగరాజు తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి ప్రభుత్వం రూ. 2203 క్వింటాలు ధరను ప్రకటించడం జరిగిందన్నారు, అనంతరం ఆయన కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు రైతులకు పలు సూచనలు చేశారు, కేంద్రం దగ్గరి హమాలీలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున హమాలీలు ఇతరులు పార్టీలకు సంబంధించిన టీషర్టు కానీ గుర్తులు కానీ పెట్టుకోకూడదని వివరించారు, కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్యాట అలివేల, మెహముదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మెరిసిన స్కాలర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**మక్తల్,మేజర్ న్యూస్:** బుధవారం రోజు విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో విజయదుందిభి మ్రోగించిన స్కాలర్స్ జూనియర్ కాలేజ్ మక్తల్. రాష్ట్రస్థాయి ర్యాంకులు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరంలో సాధించడం జరిగింది. బైపిసి ద్వితీయ సంవత్సరంలో శిరీష 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించడం జరిగింది. యంపీసీ ద్వితీయ సంవత్సరంలో సానియా 1000 మార్కులకు 980 పొంది రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. అదేవిధంగా సి ఈ సి ద్వితీయ సంవత్సరంలో నర్మదా 1000 మార్కులకు గాను 931 మార్కులు పొంది మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. బైపీసీ ప్రథమ సంవత్సరంలో శ్రావణి 440 కి 435 మార్క్స్ సాధించడం జరిగింది ప్రథమ సంవత్సరంలో అనుశ్రీ, త్రివేణి, ఆంజనేయులు గౌడ్ ముగ్గురికి 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం జరిగింది. అదేవిధంగా సిఇసి ప్రథమ సంవత్సరంలో రాజేశ్వరి, రజియా ఇద్దరికి 500 మార్కులకు 458 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు . ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం మరియు అధ్యాపకులు, అభినందించడం జరిగింది.

సూర్య
www.suryaa.com
గురువారం
25 ఏప్రిల్ 2024

## వాగ్దేవి విద్యార్థుల అద్భుత ఫలితాలు



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో బుధవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించిన ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించారు. సెకండియర్ బైపీసీ విభాగంలో మునావర్ ఫాతిమా 992 మార్కులు ఎంపీసి విభాగంలో సోనియా 990 మార్క్స్ జూనియర్ బైపీసీ విభాగంలో సఫూరా 438 మార్క్స్ జూనియర్ ఎంపీసీ విభాగంలో రేవంత్ రెడ్డి 466 మార్క్స్ ముజామిల్ 466 మార్క్స్ ఇర్ఫాన్ 465 నవనీత్ కుమార్ గౌడ్ 465 మార్క్స్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .వీరిని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదువుతూ జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో చాటాలని విద్యార్థులకు సూచించారు. కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి కేవలం మనిషికి మాత్రమే ఉంటుందని జీవితంలో ఒక సక్సెస్ ఫుల్ పర్సన్ గా మారడానికి ఇటువంటి విజయాలు దోహదపడతాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి , సిబ్బంది సాధిక్ అలీ, కళాశాల ప్రిన్సిపాల్ గీతా దేవి, ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల అద్భుత ఫలితాలు





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు 89% ఉత్తీర్ణత సాధించారు దాసీరా%శీ% 1000కి 892 సెకండ్ ఇయర్ టాపర్ గా ద్వితీయ సంవత్సరంలో 118 మందికి విద్యార్థులు హాజరుకాగా 106 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 89% ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 119 మంది విద్యార్థులు హాజరుకాక 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఎంపీసీ లో అంజలి 470కి 455 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరం విద్యా సంవత్సరం ఫలితాల్లో మిడ్జిల్ జూనియర్ కళాశాలలో టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ వెంకటయ్య తెలిపారు

## తెలంగాణ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో జటప్రోలు విద్యార్థి స్టేటంట్ ర్యాంకు



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** నేడు విడుదల అయిన ఇంటర్ మొదటి సంవత్సరం (2024) ఫలితాల్లో పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామానికి చెందిన కోల్లి యశ్వంత్ రెడ్డి %ం/శీ%కోల్లి భాస్కర్ రెడ్డి 470/468 మార్కులు సాధించి తెలంగాణ స్టేట్ ర్యాంకు రావాడం జరిగింది. యశ్వంత్ రెడ్డి మహబూబ్‌నగర్ ప్రతిభా కాలేజీలో ఎంపీసీ చదువుతున్నాడు మంచి ఫలితాలు సాధించినందుకు ఇతను తల్లి తండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పేట విద్యార్థిని



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రనికి సంబంధించిన కీర్తిశేషులు పోషల్ కిషోర్ కుమార్ గారి అమ్మాయి పోషల్ అనన్య హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కుల గాను 467 మార్కులు రావడంతో పేట విద్యార్థిని స్టేటు ఫస్ట్ ర్యాంకు నిలిచింది. అందుకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే నారాయణపేట వాసులు, స్నేహితులు, పాఠశాల గురువులు, కాలేజీ యాజమాన్యం సంతోషంతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకుతో మెరిసిన కంసాన్పల్లీ విద్య కుసుమం

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం లోని కంసానపల్లి గ్రామానికి చెందిన కుర్వ శివరాజ్ కూతురు అయినా సింధూజ ఎంపీసీ విభాగం లో స్టేట్ మూడవ ర్యాంక్ సాధించినది. వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కంసాన్పల్లికు చెందిన సింధుజ(కుర్వ శివరాజ్ లక్ష్మీలకుమార్తె) ఇంటర్మీడియట్ ఫలితాలో సత్తా చాటింది ఎంపీసీ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. విద్య అభిమానులు హర్షం వేక్తం చేసారు.

# పంచాక్షరితో మారుమోగిన నల్లమల

### - ఊహించని విధంగా తరలివచ్చిన భక్తులు - లోయలో సౌకర్యాలు కరువు - భక్తుల ఇక్కట్లు







**లింగాల, మేజర్ న్యూస్:** మరో అమర్నాథ్ యాత్రగా ప్రాచుర్యం పొందిన మండలంలోని అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ పరిధిలోని దట్టమైన లోతట్టు అటవీ ప్రాంతంలో కొండ గుహల్లో వెలసిన సలేశ్వరం లింగమయ్య బ్రహ్మోత్సవాల సందర్భంగా లింగమయ్య దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులతో సలేశ్వరం జనసంద్రమైంది. పున్నమి తర్వాత బుధవారం భక్తుల రాకపోకలకు నల్లమల ప్రాంతం ఓంకార నాదంతో, పంచాక్షరితో మారుమ్రోగింది. హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ అంటూ శివనామస్మరణ శరణు ఘోషతో నల్లమల అడవి ప్రాంతం మారుమ్రోగుతున్నది. చెంచులే పూజారులుగా స్వామివారికి సేవలు అందించే ఈ ఉత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పరాహాబాద్ గేటు నుంచి పుల్లయ్య పల్లి వరకు వాహనాలు బారులు తీరాయి. ప్రమాద భరితమైన లోయలోని లింగమయ్యను భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటే పాపపరిహారం కలుగుతుందని భక్తుల విశ్వాసం. అందుకే మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా వయోలింగ లేకుండా గుంపులు గుంపులుగా ఎత్తైన కొండలు ఎక్కుతూ లోతైన లోయలు దిగుతూ రాళ్లూరప్పల మధ్యన కాలినడకన వెళ్లి స్వామివారికి ఎదురుగా పైనుండి కిందికి పారే జలపాతం నీటితో స్నానం ఆచరించి లింగమయ్యను దర్శించుకుంటున్నారు. సలేశ్వరం క్షేత్రాన్ని దేవాదాయ శాఖ పట్టించుకుని మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు కోరుతున్నారు. అటవీ ప్రాంతంలో రాళ్లు రబ్బల మధ్య నడుచుకుంటూ వెళుతున్నప్పుడు దేవుడు గుర్తుకు వస్తాడని భక్తులు అంటున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి టి డి ఓ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏసీఎంఓ తిరుపతయ్య పర్యవేక్షణలో మూడు జనరేటర్ల ద్వారా 120 రెడ్ లైట్ లతో లోయలో విద్యుత్ సౌకర్యంతో పాటు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు బోజన వసతి, మంచినీటి వసతి, అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వపరంగా వైద్య సౌకర్యం కల్పించారు. చెంచుల ఆరాధ్య దైవమైన లింగమయ్యను దర్శించుకునేందుకు ఊహించని రీతిలో వివిధ జిల్లాల భక్తులు చెంచులు తరలి వచ్చారు. లింగమయ్యకు కుడివైపున మూడు అడుగుల వీరభద్రుడు వెలిశాడు. లోయలో దిగుతున్నప్పుడు భక్తులను రక్షించేందుకు కాలభైరవుడు వెలిశాడని చెంచులు అంటున్నారు. లింగమయ్య స్వామిని దర్శించుకోవడం ఎంతో సాహసంతో కూడిన దైవచింతన. ప్రకృతి సౌందర్యం ముందు సాహసం అనిపించడం లేదని భక్తులంటున్నారు.గతంలో మాదిరిగా కాకుండా అటవీశాఖ అధికారులు మూడు రోజులకు కుదించి ఆంక్షలతో భక్తులకు పగలు మాత్రమే అనుమతి ఇవ్వడంతో విపరీతమైన రద్దీ పెరిగింది.మూడు రోజులపాటు నల్లమల అభయ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతల నుండి ఎవరు ఊహించని విధంగా ఈసారి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి గంటల తరబడి వేచి ఉండి లింగమయ్య దర్శనం చేసుకున్నారు. వాహనాల రద్దీ పెరగడంతో భక్తులు గంటల తరబడి ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధిక మొత్తంలో టోల్ గేట్ రుసుములు వసూలు చేసిన అటవీశాఖ అధికారులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లను చేయలేదని విమర్శలు తలెత్తాయి. భగీరథ నీళ్లు భక్తుల దాహార్తి తీర్చింది. లోయలో నీటి ఎద్దడి తీవ్రంగా తలెత్తడం వల్ల అధిక ధరలు చెల్లించి వాటర్ బాటిల్ లను కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని భక్తులు వాపోయారు. ధరలను నియంత్రించాల్సిన అధికారులు అవేమీ పట్టించుకోకపోవడంతో భక్తుల నుండి అధిక మొత్తంలో వ్యాపారస్తులు డబ్బులను దండుకున్నారు. ఏది ఏమైనా ఉత్సవాలను మూడు రోజులకు కుదించడం వల్ల రద్దీ పెరిగింది . ఈ ఉత్సవాల సందర్భంగా సుమారు 3 లక్షలకు పైగా మంది దర్శించుకున్నట్లు దేవస్థానం కమిటీ వారు అంచనా వేశారు

## పూలే అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం : డీబీఎస్యూ మండలాధ్యక్షుడు కొనింటి బాలయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే అంశంపై ఈనెల 25న సిఐటి కార్యాలయం మహబూబ్ నగర్ లో నిర్వహించే జిల్లా సదస్సు కరపత్రాన్ని డి బి యస్ యూ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా డి బి యస్ యూ మండల అధ్యక్షుడు కొనింటి బాలయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంది అన్నారు.ఈ రాజ్యాంగం పనికిరాదు, మనస్మృతే మన రాజ్యాంగం అని బిజెపి చెందిన ఎంపీలు బహటంగా మాట్లాడుతున్నారు. కావున ఈ ఎన్నికల్లో ప్రజలు బిజెపి తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటుపరం చేస్తుంది అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయి అన్నారు. మోడీ బీసీ నేత అని బిజెపి వారు గొప్పగా చెప్పుకుంటున్నారు, కానీ బీసీ కులగన ఎందుకు చేయలేదు దేశ ప్రజలకు చెప్పాలని వారు అన్నారు, కుల మతాల పేరుతో దేశ ప్రజలలో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడానికి బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తుంది, ఇటువంటి వాటిపై దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండి బిజెపి తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు.కరపత్ర విడుదల చేసిన వారిలో డిబి యస్ యూ నాయకులు సి.ఆనంద్,శాంతయ్య, నర్సింహులు, కృష్ణ, కొనింటి రఘు, సురేష్ కుమార్, సతీష్, రాజ్ కుమార్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకే పోలీస్ కవాతు : యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్, మేజర్‌న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజల భద్రత పై భరోసా కల్పించడానికి పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.మక్తల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన సోమేశ్వర బండ, మద్వార్ గ్రామాలలో యస్.ఐ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని యస్.ఐ తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,ఐ టి బి పి, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో అక్షర కళాశాల విద్యార్థుల విజయకేతనం



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో విజయ ఢంకా మోగించారని కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రథమ సంవత్సరము బిపిసి విభాగములో శ్ ఆయేషా ఇస్రా సిద్ధికి.437/440 , భార్గవి436, లక్ష్మీ ప్రియ 436, సానియా ఆఫ్ నైన్ 436, సౌమ్య 431, ఎంపిసి విభాగములో అఖిల్ గౌడ్462, కృతి శ్రీ 460 , కౌశిక 457, బి. వర్షిత 457, మార్కులు సాధించారని తెలిపారు. ద్వితియో సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సుహరీత్ భరద్వాజ 988, పి శిరీష 976, గాయత్రి నేహ తబస్సుం 973, త్రిపుర 967, రేష్మిత 946 లు మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బిపిసి విభాగములో ఆమెన తబస్సుం 974, ఆసియా తబస్సు%శీ% 960 అస్మాసిద్ధికి 953 లు మంచి మార్కులు సాధించారు. కళాశాల సెక్రటరీ కే. ఫణి ప్రసాద్, కళాశాల లెక్చరర్స్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రశంసించారు.

## ఇంటర్ ఫలితాలలో కేజీబీవీ విద్యార్థుల ప్రభంజనం



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ప్రత్యేక అధికారులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి.

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల విద్యార్థులు ప్రతిభను కనబరిచి ఉత్తీర్ణత సాధించారని డీఈఓ ఎ. రవీందర్ తెలిపారు. రెండవ సంవత్సరం ఫలితాలలో సుమారు 89% ఉత్తీర్ణత సాధించినారు. మహబూబ్నగర్ అర్బన్ కేజీబీవీ విద్యార్థిని అరుణ 976 మార్కులు బైపిసి విభాగంలో లావణ్య 974 మార్కులు సాధించారు.సీఈసీ విభాగంలో దేవరకద్ర విద్యార్థిని విజయలక్ష్మి912 మార్కులు సాధించింది. ఎంపిహెచ్డబ్ల్యు విభాగంలో జడ్చర్ల విద్యార్థిని గాయత్రి 971 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం ఫలితాలలో సుమారు 79 శాతం ఉత్తీర్ణత సాధించినారు. ఎంపీసీ విభాగంలో మహబూబ్నగర్ అర్బన్ కేజీబీవీ విద్యార్థిని మయూరి 462 మార్కులు సాధించింది. బైపిసి విభాగంలో నవాబ్పేట్ కేజీబీవీ విద్యార్థిని సరిత 432 మార్కులు సాధించింది. సిఈసి విభాగంలో జడ్చర్ల కేజీబీవీ విద్యార్థిని అఫీయ అంజుమ్ 469 మార్కులు సాధించింది మరియు ఎంపీహెచ్డబ్ల్యు విభాగంలో జడ్చర్ల విద్యార్థిని అనిత 474 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు కేజీబీవీ ప్రత్యేక అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అభినందించినారు వీరు భవిష్యత్తులో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించాలని రాబోయే ఎంసెట్ పరీక్షల్లో అత్యున్నత ర్యాంకు సాధించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో డాక్టర్ బాలు యాదవ్ బైకాని, ప్లానింగ్ కోఆర్డినేటర్ గోవర్ధన్ గౌడ్ ఎఫ్ ఎ ఓ రషీద్ అర్బన్ ప్రత్యేక అధికారి శంకరమ్మ పాల్గొన్నారు.

## ఇంటర్‌లో 60 శాతం ఉత్తీర్ణత




**చారకొండ మేజర్ న్యూస్ :** మండలం లోని కేజీబీవీ విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 31 మందికి గాను 20 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ఇంటర్ సెకండియర్ లో 10 మంది గాను 6 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్టియర్ బైపీసీ లో ఎం. శ్రావణి 440 మార్కులకు గాను 418 మార్కులు సాధించింది. ఇంటర్ సెకండియర్ బైపిసి లో ఆర్. శిరీష 1000 మార్కులకు గాను 833 మార్కులు సాధించింది. ఫస్ట్ ఇయర్ లో 60 శాతం. సెకండ్ ఇయర్ లో 66% ఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ విద్యాలయ ఎస్ వో మంజుల తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలను విద్యాలయంలో టీచర్లు అభినందించారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన కొత్ర విద్యార్థి అభిలాష్ గౌడ్



**వెల్దండ :** మండలం కొట్ర గ్రామానికి చెందిన తిర్మన్ దాస్ అభిలాష్ గౌడ్ అనే విద్యార్థి ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో తన సత్తా చాటాడు.. ఎంపీసీలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి తన ప్రతిభను చూపాడు.. అభిలాష్ గౌడ్ కల్వకుర్తిలోని వీబీస్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదివాడు. ఇంటర్ రావిర్యాల నారాయణ కాలేజీ లో చదువుతున్న అభిలాష్ గౌడ్ స్టేట్ టాపర్ ర్యాంక్ మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు చంద్రకళ నాగరాజు గౌడ్, పలువురు నాయకులు, గ్రామస్తులు అభిలాష్ గౌడును అభినందించారు.. చదువులో మరింతగా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన స్కాలర్స్ కళాశాల విద్యార్థులు

### - బైపీసీలో 438 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన యశశ్రీ, 437 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన స్రవంతి, సుమయ్య నజనిన్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో వనపర్తి స్కాలర్స్ కళాశాల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. బైపీసీలో 438 మార్కులతో యశశ్రీ స్టేట్ మొదటి ర్యాంకు సాధించగా , 437 మార్కులతో స్టేట్ రెండవ ర్యాంకు స్రవంతి, సుమయ్య నజనిన్ సాధించారు. ప్రథమ సం౹౹ %దీఱౡ.జ% లో యశశ్రీ - 438 మార్కులతో స్టేట్ ఫస్ట్, స్రవంతి - 437 స్టేట్ సెకండ్ , సుమయ్యనాజినీన్ - 437 స్టేట్ సెకండ్, షాహిస్త తహినియత్ 436 స్టేట్ థర్డ్ బి. శిరీష - 436 స్టేట్ థర్డ్, ఎస్. హన్సిక - 435 స్టేట్ 4వ, సైబ సబ్రీన్ - 435 స్టేట్ 4వ, బి. శిరీష - 435 స్టేట్ 4వ, ఎస్. ఇందు - 434 స్టేట్ 5వ ర్యాంకులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కె. అభినయకృష్ణ- 465 మార్కులు, డి. రాజు 465, సోని 464, 2. 462, 3. హర్షిత్ - 457 మార్కులు సాధించారు. 462, 2. 2 - 458, -457, ప్రథమ సంవత్సరంలో సీఈసీ కె.చందు - 463, హర్షిత - 458 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరము ఎంపీసీలో ప్రశాంతి - 988, పి. అనుశ్రీ - 983 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ లో ఎం.డి. కౌసర్ - 984 మార్కులు, సుమయనూర్ - 982, కె. అరుణ - 981 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ లో జి. వర్ష - 925, అయేష రుబిన్ - 904 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంఈసీలో ఎ.బి.శశి - 905 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను పూలబొకెలతో అభినందిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థని విద్యార్థులను, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ. శ్రీధర్, మధుసూదన్ గుప్త లను , విద్యార్థుల తల్లిదండ్రులను డైరెక్టర్లు డా?పి. జగదీశ్వర్, డా? జి. వరప్రసాదరావు, బి. నాగేశ్వరెడ్డి, డా? ఎల్.సత్యనారాయణరెడ్డి లు అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన దళిత ఆణిముత్యం : 975 మార్కులతో టాపర్‌గా యం,రవికుమార్



**నర్వ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి.ఈ ఫలితాలలో ఎందరో విద్యార్థులు ఉత్తమ మార్కులతో తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కాగా ఈ ఫలితాలలో ఎందరో పేదింటి ఆణిముత్యాలు సైతం ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించి తమ తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సత్తా చాటారు. నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని కల్వల గ్రామానికి చెందిన మాడన్ గారి మిల్లర్ నర్సిములు, మరియు లక్ష్మమ్మ కుమారుడు యం రవి కుమార్ ఇంటర్మీడియట్ లో అత్యధికంగా 975 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. తమ ఉన్నత చదువు చదవాలని తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధిక మార్కులు సాధించి న యం రవికుమార్ ని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు, నాయకులు అభినందించారు.భవిషత్ లో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ ఫలితాల్లో రిషి విద్యార్థుల జయకేతనం




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** తెలంగాణ ఇంటర్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి జయకేతనం ఎగుర వేశారు. రిషి కళాశాలలో ద్వితీయ సంవత్సరం యం.పి.సి చదువుతున్న వి. అమూల్య వెయ్యి మార్కులకు గాను 993 మార్కులు, 991 మార్కులతో ఎస్. సాకేత్ సింగ్ అగ్రభాగాంలో నిలిచి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో నిలిపిందని కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్ కళాశాల సలహాదారు వెంకటయ్య, డీస్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరిబాబు హర్షం వ్యక్తం చేశారు. రిషి జూనియర్ కళాశాల నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తూ సంచలన ఫలితాలకు కేంద్ర బిందువుగా మారిందని కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్ అన్నారు. అధ్యాపకుల కృషి, తల్లితండ్రుల సహకారం ప్రణాళికాబద్ధమైన సమగ్ర ప్రణాళికతోనే ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలతో రిషి కళాశాల అగ్రభాగాన నిలుస్తోందన్నారు. బైపిసి విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అహ్మదున్నీసాబేగం వెయ్యి మార్కులకు గాను 989 మార్కులు సాధించి అగ్రభాగాన నిలిచిందన్నారు. దానియా నాజిష్ 987 మార్కులు కె. అనన్య 985 మార్కులు అంకితారెడ్డి 983 మార్కులు, జి, సుమేధాచంద్ర 982 మార్కులు సాధించి కళాశాలకు జిల్లాకు పేరు తెచ్చారని కరస్పాండెంట్స్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కళాశాలకు చెందిన కె. విజ్ఞి 470 మార్కులకు గాను 468 మార్కులు, యం. వర్షిణి 468 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని తెలిపారు. వై.పీ.సి విభాగంలో తదుణ్వోయి, ఎ. భావన కె. హిమబిందు 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు యం.పి.సి. విభాగంలో 76,7 శాతం, యం.పి.సి. విభాగంలో 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలికాల్లో యం.పి.సి విభాగంలో 66 శాతం, బై.పి.సి విభాగంలో 83 శాతం ఫలితాలలో రిపి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. బాణాసంచాకాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు మిఠాయిలను పంపిణి చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

## ఇంటర్‌లో సత్తా చాటుకున్న నల్లమల విద్యార్థి మణికంఠ



**లింగాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి లింగాలకు చెందిన కృష్ణాచారి కుమారుడు విద్యార్థి మణికంఠ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాడు. హైదరాబాద్ మియాపూర్ లోని శ్రీ విశిష్ట జూనియర్ కళాశాలలో బైఫిసీ ఫస్ట్ ఇయర్ చేసిన మణికంఠ 440 మార్కులకుగాను 435మార్కులు సాధించాడు. గ్రామీణ స్థాయి విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడంతో అధ్యాపకులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

## సత్తా చాటిన మరికల్ మణికంఠ కళాశాల విద్యార్థులు



**మరికల్ మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాలలో మరికల్ మండల కేంద్రంలోని మణికంఠ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్. సౌమ్య శ్రీ టోటల్ 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించింది. ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఐశ్వర్య 939 మార్కులు సాధించింది. బైపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెంకటేష్ 916 మార్కులు సాధించాడు. ప్రథమ సంవత్సరం సిఈసి విభాగంలో అనూష 413మార్కులు సాధించారు. మరికల్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఒకేషనల్ విభాగంలో సౌమిత్ర 972 మార్కులు, పల్లవి, కృప ఇద్దరికీ 969 మార్కులు రావడం జరిగింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, విభాగంలో ఏం శిరీష 899 మార్కులు, బైపీసీ విభాగంలో జీ.అఖిల 899 మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించడంతోపాటు కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి, మండల స్థాయి ర్యాంకులను సాధించడంతో విద్యార్థులను పలువురు అభినందించారు. మణికంఠ కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎన్.అనురాధ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తక్కి అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, స్వప్న, అనిత, రఘు, ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
25 ఏప్రిల్ 2024

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### - ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ :మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ గుండె నిర్మల విజేందర్ గౌడ్ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి అచ్చంపేట కల్వకుర్తి ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి లతోపాటు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు.

## బోరు మరమ్మత్తు చేయించి తాగునీటి ఎద్దడి తీర్చండి

### - రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యవర్గ సభ్యుడు శ్యామ్



**వనపర్తి, మేజర్ న్యూస్** : వనపర్తి పట్టణం ఇందిరా కాలనీ 5వ వార్డ్ లో దేవుని అంజనమ్మ ఇంటి పక్కన ఉన్న బోరు గత రెండు రోజులుగా ఎ ని చేయకపోవడంతో, ఇందిరా కాలనీ వార్డు ప్రజలకు, ప్రక్కనే ఉన్న వార్డు ప్రజలు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కార్యాలయము ఏఈ కి ఫోన్ ద్వారా సమాచారం ఇద్దామని పలుమార్లు ఫోను చేసిన కూడా లిఫ్ట్ చేయడం లేదు. మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసిన స్పందన లేదు. కావున సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, పనిచేయని బోరును మరమ్మతులు చేసి వార్డు ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యవర్గ సభ్యుడు శ్యామ్ కోరారు.

## వివాహ వేడుకలకు హాజరై మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** బుధవారం నాడు నారాయణపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, భారస జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి జిల్లాలో జరిగిన పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## దశధినఖర్మలో పాల్గొన్న ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబు పేట మండల కేంద్రంలో మేధరి వెంకటయ్య దశధినకర్మ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు బీఆరెస్ పార్టీ అండగా ఉంటామని మనోధైర్యం ఇచ్చారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి గోపాల్ గౌడ్ ప్రతాప్ మెండె అంజయ్య శేఖర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఈత సరదా విషాదం కాకూడదు : జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్

### - తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల, చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాలు, స్విమ్మింగ్ పూల్‌ల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన నారాయణపేట జిల్లా పరిధిలోని ప్రజలు అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు అని జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రులు లేదా ట్రైనర్ల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ అధికారులతో కలిసి జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

## పోలీస్ తనిఖీల్లో 6,76,920/- రూపాయలు సీజ్ : జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్ :** లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో 6,76,920/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ తెలిపారు. ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహనాల తనిఖిలలో ఐదుగురు వ్యక్తుల నుండి 3,97,420/- ( సలీం పాషా నుండి 1 లక్ష , షేక్ మహమ్మద్ ఫరూక్ నుండి 1 లక్ష, షేక్ అబ్దుల్లా నుండి 58,500/-, ఎండీ ఇమ్రాన్ నుండి 80,000/-, విశ్వనాథ్ రెడ్డి నుండి 58,920/-)రూపాయాలను , ఐజ మండలం వెంకటాపురం స్టేజీ లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి 95,000/- రూపాయలను , మానో పాడు మండల%శీ% లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి 70,000/- రూపాయలను మరియు కేటీ దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ నందిన్నె చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి వద్ద నుండి 1,14,500/- లను మొత్తం 6,76,920/- రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## పిర్యాదు దారులు ఆన్లైన్ రిసిప్ట్ తప్పని సరి పొందాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రజలు ఎవరైనా తమ సమస్యల పై గాని , ఇతర అంశాల పై గాని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి పిర్యాదు చేసినప్పుడు వెంటనే తప్పని సరిగా రిసెప్షన్ సిబ్బంది ఇచ్చే ఆన్లైన్ రిసిప్ట్ పొందాలని జిల్లా ఎస్పీ రితిరాజ్. ప్రజలకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సిబ్బంది ని కేటాయించి పని తీరును మెరుగుపరిచి, బాధితులకు వేగవంతంగా పోలీస్ సేవలు అందించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . పోలీస్ స్టేషన్ కు పిర్యాదు రాగానే అక్కడే ఉండే రిసెప్షన్ సిబ్బంది సీసీ టి ఎన్ ఎస్ అప్లికేషన్ లోనీ పి ఎం ఎస్ (పిటిషన్ మానేజ్మెంట్ సిస్టం ) లోకి వెళ్లి పిర్యాదు వివరాలు అప్డేట్ చేసి పిర్యాదు దారుడు వ్రాత పూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదును అప్లోడ్ చేయడం జరుగుతుంది. అనంతరం పిర్యాదు స్వీకరించినట్లు ఒక నెంబర్ కేటాయించిన రిసిప్ట్ పిర్యాదు దారులకు పోలీస్ సిబ్బంది ఇవ్వడం జరుగుతుంది. దీనిని ప్రతి ఒక్క పిర్యాదు దారుడు తప్పకుండా పొందాలి. ఏదైనా ఒక షాపు కు వెళ్ళి మనం ఒక వస్తువును కొన్నప్పుడు ఎలా అయితే రిసిప్ట్ పొందుతమో అదే విధంగా పోలీస్ స్టేషన్ లో ఏదైనా సమస్య, విషయం గురించి పిర్యాదు చేసినప్పుడు తప్పని సరిగా పోలీస్ వారి నుండి రిసిప్ట్ పొందాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ విధంగా రిసిప్ట్ పొందడం ద్వారా ఎన్ని రోజులకు అయిన పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇచ్చిన పిర్యాదు పై పోలీస్ అధికారులు ఏలాంటి చర్యలు తీసుకున్నారో అడుగవచ్చు అని, అలాగే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్టు గా ఎవిడెన్స్ కు ఉపయోగపడుతుందని, తమకు జరిగిన న్యాయం పై సంతృప్తి చెందక పోతే పై స్థాయి అధికారులను కలిసినప్పుడు గతంలో పిర్యాదు చేసిన ఆధారాలు చూపడం వల్ల పై స్థాయి అధికారులు అట్టి పిర్యాదు పై క్రింది స్థాయి పోలీస్ అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారో అడిగేందుకు విలుగా ఉంటుందనీ కావున ఎవరైనా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పుడు తప్పని సరిగా పిర్యాదు దారులు రిసిప్ట్ పొందాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాలి : మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి





**మక్తల్,మేజర్ న్యూస్:** ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఈ ప్రాంత ప్రజల ప్రతి ఒక్కరికి ఉండాలని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు బుధవారం మక్తల్ మండల పరిధిలోని భూత్పూరు గ్రామంలో మాదాసి కురువ యాదవులు నిర్వహించిన ఎల్లమ్మ తల్లి బండారు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... యాదవులు లక్ష్మీ పుత్రులని వారికి ఆ భగవంతుడు యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని ఆయన కోరారు నిస్వార్థం లేని వ్యక్తులని వారు ప్రేమను ఇతర ప్రజలకు పంచే మనసు దయగల వ్యక్తులని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ఆలయ పూజారులు శాలువా బండారుతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ భూత్పూర్ మాజీ సర్పంచ్ కురువ హనుమంతు బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు ఆనంద్ చందాపూర్ అశోక్, కుమార్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, చిన్న నరసింహులు,అశోక, లింగప్ప, చిన్న లింగప్ప, పెద్ద కురువ ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండిఅంతరాష్ట్రస్థాయి వృషభరాజములచే బల ప్రదర్శన

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండరామ స్వామి జాతర మహోత్సవ పురస్కరించుకొని అంతర్రాష్ట్ర స్థాయి వృషభరాజముల చే బల ప్రదర్శన నిర్వహించబడునని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో 25, 26 మండల స్థాయి బండలాగు పోటీలు నిర్వహించబడునని కార్య నిర్వాహకులు తెలిపారు సీనియర్ సైజు ఎద్దుల బల ప్రదర్శన మొదటి బహుమతి 70000 రెండవ బహుమతి 50 వేలు మూడో బహుమతి 30000 నాలుగో బహుమతి 20 వేల రూపాయలు ఐదవ బహుమతి 15000 ఆరో బహుమతి 10000 న్యూ క్యాటగిరి ఎద్దుల ప్రదర్శన 28న మొదటి బహుమతి 50,000 వేల రూపాయలు రెండో బహుమతి 30000 మూడో బహుమతి 20000 నాలుగో బహుమతి 10000 ఐదో బహుమతి 6000 ఇవ్వబడునని పాల సైజు ఎద్దులచే బల ప్రదర్శన 29న నిర్వహించబడునని మొదటి బహుమతి 30000 రెండో బహుమతి 20000 మూడో బహుమతి 15000 నాలుగో బహుమతి 10000 ఐదో బహుమతి 5000 రూపాయలు అందజేయున్నట్లు తెలిపారు.

## రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో

# గెలవడం ఖాయం : ఆకిటి నవీన్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24) :తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన వారి ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి కృషి చేస్తామని మేడ్చల్ పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిల ఆదేశాల మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో మల్కాజ్ గిరి ఎంపీగా గెలిపించుకుంటామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదని కేవలం ఎన్నికల్లో లబ్ది పొందడానికే కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలకు మంగళవారం ఒక ప్రముఖ ఛానల్లో నిర్వహించిన డిబేట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు సేవ చేశామే తప్ప అవినీతి చేయలేదని వెల్లడించడం పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏ మేరకు సాయం చేసిందో ప్రజలే అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని నాయకులతో పాటు కార్యర్తలను ప్రతి ఒక్కరీని కలుపుకోని ముందుకు సాగుతూ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని కోఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థుల వీడ్కోలు సంబరాలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల యందు మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఇస్రాత్.. వీడ్కోలు జరుపుకున్న విద్యార్థినిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థినిలు చురుకుదనంతో బాగా చదవడం వలన కళాశాలకు మంచి పేరు తెచ్చి పెట్టారని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి – నల్ల మల్లారెడ్డి




కంపెనీల ప్రతినిధులతో డైరెక్టర్ దివ్య నల్ల

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 24) : ఇంజనీరింగ్ విద్యార్థులు తమ జీవనశైలిలో క్రమశిక్షణ, పట్టుదల, సమయ పాలనను అలవర్చుకుంటే ఉన్నత లక్ష్యాలను అధిగమించవచ్చని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల గౌర అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల ఆధ్వర్యంలో డిఎక్సి టెక్నాలజీస్, కాగ్నిజెంట్, గ్రేజియన్ టెక్నాలజీస్ ప్రై.లిమిటెడ్, ఏ కే ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్ఐసిఎంఏఆర్, జెన్ టెక్నాలజీస్, యైజెన్ ల్యాబ్స్, సత్వ బయోలాజికల్, రమేష్ రామకృష్ణ ఇంజనీరింగ్ వర్క్స్, నిఖిత ఇండస్ట్రీస్, నవనామి గ్రూప్, ఉస్మానియ యూనివర్సిటీ బిజినెస్ ఇంక్యుబేటర్ అనే 13 పారిశ్రామిక కంపెనీలతో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో సమయం వృదా చేయకుండా క్రమశిక్షణ పట్టుదల, సమయ పాలనతో ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. రోజు రోజుకు అభివృద్ధి చేందుతున్న సాంకేతికను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నిత్య విద్యార్థిలాగా నూతన అంశాలపై నైపుణ్యత పెంపోందిచుకోవాలని, నైపుణ్యత ఉన్నప్పుడే మెరుగైన ఉపాధి అవకాశాలు అందుతాయని అన్నారు. విద్యార్థులు ఎక్కువగా సోషల్ మీడియాలో సమయం వృదా చేస్తున్నారని, ఇది జీవితంలో ఎదుగుదలకు విరోధిగా నిలుస్తుందని తెలిపారు. సదస్సులో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులకు జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.యస్.వి రమేష్, యం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ ఏ.రాజశేఖర్, అధ్యాపకులు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి.

## ఎన్నికల్లో యువజన కాంగ్రెస్

# నాయకుల పాత్ర కీలకం

● ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 24)ః యాలాల్ మండలంలో చెన్నారం అనిల్ కుమార్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో యాలాల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించింది అంటే అది యోజన కాంగ్రెస్ నాయకుల కష్ట ఫలితమని చెప్పవచ్చని అన్నారు పార్లమెంటు ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు, కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడ్డ ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్ లో ఎవరి సామర్థ్యానికి వారికి సరిపోయే విధంగా అవకాశాలు కల్పించే విధంగా ఎమ్మెల్యేగా తాను భాధ్యత తీసుకుంటాననీ యువజన కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ జీషన్ హైమద్,కృష్ణం రాజు చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్,కావాలి సంతోష్ ఇంచార్జ్,బస్వరాజు మండల ఇంచార్జ్,పలువురు నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి

# దోకూరి ప్రభాకర్‌రెడ్డి చేయూత







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిక్కల కృష్ణయ్య తిక్కల బాలమ్మ నిరుపేద దంపతుల కుమార్తె తిక్కల అశ్విని వివాహ సందర్భంగా వారి ఆర్థిక పరిస్థితులను స్థానిక నాయకుల ద్వార తెలుసుకొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకర్ ప్రభాకర్ రెడ్డి, రాంపూర్ మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య, కృష్ణా రెడ్డి, చిన్నహరిమోహన్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, తలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మధు, ప్రవీణ్ రెడ్డి, తిక్కల చంద్రయ్య, రమేష్, హరీష్ , శివ, తదితరులు పాల్గోన్నారు.

## సికింద్రాబాద్ నుంచి శంషాబాద్‌కు పుష్పక్ బస్సుల సర్వీసులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ఆరంఘర్ రూట్‌లో వెళ్లే పుష్పక్ బస్సులు ఈ నెల 25 వ తేదీ నుంచి రూట్ మార్చి నడుపనున్నట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్, మెహదీపట్నం డిపో మేనేజర్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఈ బస్సులు మెహదీపట్నం మీదుగా వెళ్లేవని, ఇప్పటి నుంచి ఫ్లై ఓవర్ కింది నుంచి బస్సు సర్వీసులు ఉండనున్నాయని వివరించారు. ఈ మేరకు ప్రయాణికులు గమనించి బస్సు సదుపాయాన్ని పొందాలని సూచించారు. ప్రతి గంటకు ఒక బస్సును సికింద్రాబాద్ నుంచి శంషాబాద్ రైల్వేస్టేషన్‌కు నడుపుతున్నామని వివరించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ గోడేకిఖబర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ సంకట హరణ్ హనుమాన్ దేవాలయంలో మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షులు అమిత్ వ్యాస్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చి,స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకల్లో బీజేపి నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 24)ః
దోమ మండలంలోని మల్లేపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రిత్వ శాఖ, కేంద్ర టెలికాం అడ్వైజరి కమిటీ సభ్యులు హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి, పరిగి అసెంబ్లీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్, పూడూర్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు రమేష్, బిజెపి నాయకులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోండి

### - సీఎంకు పోస్టు కార్డు పంపిన పెద్ద ఆదిరాల రైతులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రైతులకు ఇచ్చిన మాట నిలపెట్టు కోవాలని కోరుతూ జడ్చర్ల మండల పరిధిలోని పెద్ద ఆదిరాల గ్రామానికి చెందిన రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు ఎన్నో హామీలు ఇచ్చారని అన్నారు. ప్రధానంగా ప్రతి రైతుకు రెండు లక్షల ఋణమాఫీ ,క్వింటాలు వరికి ఐదు వందల బోనస్, ఎకరాకు 15000, రైతు భరోసా,కౌలు రైతులకు ఇస్తానన్నా రైతు భరోసా,200 ఉచిత కరెంటు అమలు చేయడం లేదన్నారు. ఇకనైనా ఇచ్చిన మాట నిలుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెద్దఅదిరాల గ్రామ రైతులు కుర్వ బీరయ్య, మాల నర్సింహ, పర్శనాయక్, దానం చెన్నయ్య, బాలయ్య, కుర్వ రామచంద్రయ్య, మల్లయ్య ఉన్నారు.

## డిప్లమా కోర్సులో మూడేళ్లు శిక్షణ

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని యువతకు 2024 - 25 సంవత్సరానికి గాను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వారు డిప్లమా కోర్సులో మూడు సంవత్సరాల పాటు శిక్షణ ఇవ్వను న్నట్లు చేనేత మరియు జౌళిశాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణకు 9 సీట్లు కేటాయించడం జరిగిందని, ఇందులో ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి రిజర్వ్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణకు 10వ తరగతి ఉత్తీర్ణతై ఉండి, జులై,16 2024 నాటికి బీసీ జనరల్ కేటగిరి వారికి 15 - 23 సంవత్సరాల వయస్సు అలాగే ఎస్సీ , ఎస్టీ కేటగిరి వారు 15 - 25 సంవత్సరంలోపు వయసు గలవారు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులను జూన్, 10 వ తేదీ లోపు ప్రిన్సిపల్, ఎస్ పి కే యం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి - 524132 చిరునామాకు పంపగలరని ఇతర వివరములకు చేనేత మరియు జౌళి శాఖ, కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.

## బుధవారం వారం నాటికి 15మంది అభ్యర్దులు 23నామినేషన్లు దాఖలు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** బుధవారం నాటికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి 15మంది అభ్యర్దులు 23నామినేషన్లను దాఖలు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. బుధవారం రోజున 4 నామినేషన్లు రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్, పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి బుధవారం నాలుగు (04) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. 01) విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు వినయ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,%ొ%02) ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థిగా విసనకర్ర అమర్నాథ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,%ొ.. %03) ఇండిపెండెంట్ అభ్యర్థి గీత తన రెండవ సెట్టు నామినేషన్,04) ఇండిపెండెంట్ అభ్యర్థి లంద బిక్షపతి తన రెండవ చెట్టు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని తెలిపినారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 15 మంది అభ్యర్థులు మొత్తం 23, నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. గురువారం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు ఉంటుందని తెలిపారు. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల కేంద్రానికి చెందిన పిట్టల స్నేహిత ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో తన సత్తా చాటింది. అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న స్నేహిత మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించి ప్రతిభ చాటిన స్నేహితను కళాశాల అధ్యాపకులు కుటుంబ సభ్యులు అభినందించారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం : విశ్రాంత పిఈటి బి.గోపాలం






**మక్తల్, మేజర్ న్యూస్ :** జాతీయ స్కిప్పింగ్ డే ఏప్రిల్ 24 పురస్కరించుకొని ,ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో బాలికలకు స్కిప్పింగ్ పోటీలను నిర్వహించి బి.గోపాలం స్వంత ఖర్చులతో గెలుపొందిన బాలికలకు నగదు బహుమతి, మెమెంటోలను, ఓడిన బాలికలందరికీ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ కమిషనర్ భోనేశ్వర్లు విచ్చేసి, బహుమతులను అందజేసి ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ మెంటు తర్వాత కూడా బాలబాలికలకు క్రీడలు నిర్వహించి వారిని ప్రోత్సహించి నందులకు గోపాలమును అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ... 2008 నుండి ప్రతి సంవత్సరము ఏప్రిల్ 24 న దేశమంతట స్కిప్పింగ్ డే ను జరుపుకుంటారని, ప్రతిరోజు 15 నిమిషాలు స్కిప్పింగ్ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, స్కిప్పింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారని, స్కిప్పింగ్ చేయటం వలన మొత్తం శరీరాన్ని యాక్టివ్గా ఉంచుతుందని, గుండె ఆరోగ్యానికి మంచిదని ,శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుందని, ఏకాగ్రత పెరుగుతుందని, తెలివితేటలు, జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుందని, శరీరంలోని కండరాలు, ఎముకలు దృఢంగా ఉంటాయని ,గుండె జబ్బులు రాకుండా కాపాడుకోవచ్చు అని అన్నారు. గెలుపొందిన విజేతలు 14 సంవత్సరాల లోపు బాలికలు అర్చన ,పల్లవి, ప్రణతి, 12 సంవత్సరాల లోపు బాలికలు నేహా, అభిజ్ఞ, మల్లేశ్వరి వీరితోపాటు పాల్గొన్న బాలికల 100 మందికి మెడల్స్ ను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి ,గోపాలం, జిల్లా డి వై ఎస్ ఓ. వెంకటేష్ శెట్టి, మున్సిపల్ కమిషనర్ భోనేశ్వర్లు, కార్యదర్శి అమ్రేష్, జి .శ్రీనివాసులు, ఎస్. రమేష్ కుమార్, బి. దామోదర్ బాల బాలికలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు గ్రామాల మాజీ సర్పంచులు

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గ పరిధిలోని రిటైర్డ్ తహసీల్దారు మున్నెప్ప,కేటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు తాండ మాజీ సర్పంచ్ సూర్య నాయక్,ఉమిత్యాల మాజీ సర్పంచ్ సక్రునాయక్,గట్టు మండలం వాయిలకుంట మాజీ సర్పంచ్ కృష్ణవేణి భర్త నరేందర్ నాయక్ లు బిఆర్ఎస్ పార్టీని వీడి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్టీ లకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తాన్యనాయక్,కౌన్సిలర్ టి.శ్రీనివాసులు, నాగేంద్ర యాదవ్, మాలమహానాడు శ్రీనివాసులు, కొట్టేష్, జమ్మిచేడు ఆనంద్, ఆనంద్ గౌడ్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు, రాము యాదవ్, స్వామి నాయుడు తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ రామలింగేశ్వరుడి రథోత్సవం



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్న వడ్డేమాన్ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి శనివారం వరకు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి.మంగళవారం రాత్రి స్వామివారి రథోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగింది.ధ్వజ రోహణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా బుధవారం రాత్రి అఖండ భజనలు నిర్వహించారు. తెల్లవారుజామున వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నందికొల్ల సేవ, అగ్నిగుండము కార్యక్రమాలు నిర్వహిస్తారు.గురువారం మహాన్యాస పూర్వీక అభిషేకం అన్నపూర్ణ దేవికి శ్రీ సూక్తంగా అభిషేకాలు, అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.లలితా సహస్ర అమ్మవారికి కుంకుమార్చన రాత్రికి నామకరణం, డోలహరణ కార్యక్రమాలు జరగనున్నాయి.26న దంపతులచే గణపతి రుద్ర హెూమం, పార్వతి పరమేశ్వరుని కళ్యాణ మహోత్సవం ,27న వసంతోత్సవం, ఉత్సవ పరిసమాప్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాదిగా భక్తులు తరలి వస్తారు .ఈ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లను చేపట్టినట్లు దేవస్థానం పాలకమండలి సభ్యులు తెలిపారు.

## గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం

### -అభినందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ గీతాంజలి జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మరొకసారి మార్కుల ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో గీతాంజలి కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడంతో స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్. రాజేష్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ సునీంద్ర విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా లభిస్తుందని, విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అలాగే %చీజుజు% లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఇంత మంచి ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456